సాక్షి

ఉంటారు.

# నగరంలో బాలాదేవి చంద్రశేఖర్ నృత్య ప్రదర్శనలు



కలైమామణి బాలా దేవి చంద్రశేఖర్

కొరుక్కుపేట: మార్గళి సంగీతోత్సవాల సందర్భంగా పుడమితల్లికి నృత్యాంజలి సమర్పిస్తూ చెన్నై నగరంలోని పలు వేడుకల్లో కలైమామణి బాలాదేవి చంద్రశేఖర్ నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ఆమె మాట్లాడుతూ ప్రొడక్షన్ మా–ది ఎటర్నల్ ట్రూత్ పేరుతో ఈ నెల 25వ తేదీన మైలాపూర్‌లోని ఆర్ కే స్వామి హాల్‌లో నృత్య ప్రదర్శనతో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పుడమితల్లికి నృత్యాంజలి సమర్పించేలా ఈ ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 6.15 గంటలకు మైలాపూర్‌లోని ఆర్‌కే స్వామి హాలులో ప్రదర్శన జరుగుతుందన్నారు. అలాగే ఈ నెల 30 తేదీ సాయంత్రం 5.30కు మైలాపూర్‌లోని భారతీయ విద్యాభవన్‌లో కార్తీక ఫైన్ ఆర్ట్స్ మార్గళి ఉత్సవంలో, 2024 సంవత్సరం జనవరి 3 తేదీన రాత్రి 7.30 గంటలకు టి.నగర్‌లోని కృష్ణ గానసభలో, జనవరి 5న సాయంత్రం 6 గంటలకు మైలాపూర్ భారతీయ విద్యాభవన్‌లో నృత్య ప్రదర్శనలు ఇస్తున్నట్లు తెలిపారు.